# మీ కోవిడ్-19 బూస్టర్ మోతాదు తీసుకోండి



Department of Health and Human Services

MAINE IMMIGRANTS' RIGHTS COALITION

## కోవిడ్-19 బూస్టర్ మోతాదు అంటే ఏమిటి?

కోవిడ్-19 బూస్టర్ మోతాదు అంటే మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే మరియు కోవిడ్-19 కు వ్యతిరేకంగా అదనపు రక్షణను ఇచ్చే ఒక అదనపు మోతాదు వ్యాక్సిన్.

## నేను బూస్టర్ మోతాదును ఎక్కడ తీసుకోవచ్చు?

మీకు సమీపంలో ఉన్న కోవిడ్-19 వ్యాక్సిన్‌ను వేగంగా వెతకడానికి మైనే ప్రజలకు కమ్యూనిటీ వ్యాక్సినేషన్ లైన్ తోడ్పడుతుంది.

కాల్ చేయండి: 1-888-445-4111
సోమవారం-శుక్రవారం, ఉదయం 9 నుండి సాయంత్రం 5:30 వరకు.

అనువాద సర్వీసుల కోసం, ఈ నంబరుకు కాల్ చేయండి మరియు మీకు కావలసిన భాషను పేర్కొనండి.

## నేను నా బూస్టర్ మోతాదును ఎప్పుడు తీసుకోవచ్చు?

Pfizer-BioNTech లేదా Moderna కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకున్న వ్యక్తులలో, వారి ప్రారంభ సిరీస్‌కు 6 నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం తర్వాత ఈ కింది గ్రూపులు బూస్టర్ మోతాదుకు అర్హులు:

- 65 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు
- దీర్ఘకాలిక సంరక్షణ వాతావరణంలో జీవించే 18+ వయస్సు ఉన్నవారు
- వైద్య పరిస్థితులు ఉన్న 18+ వయస్సు ఉన్నవారు
- అధిక-ప్రమాదావకాశం ఉన్న వాతావరణంలో పనిచేసే లేదా జీవించే 18+ వయస్సు ఉన్నవారు

తమ J&J/Janssen కోవిడ్-19 -వ్యాక్సిన్ తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత 18 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతీ ఒక్కరికీ బూస్టర్ మోతాదులు సిఫారసు చేయబడ్డాయి.

## రవాణా అందుబాటులో ఉందా?

అవును, రవాణా అవసరమైతే MANA కు కాల్, టెక్స్ట్ లేదా ఇమెయిల్ చేయండి:
207-387-0749 | car@mana-maine.org

లేదా 1-855-608-5172 (ModivCare) కు కాల్ చేయండి

## నేను వ్యాక్సిన్‌లను మిక్స్ & మ్యాచ్ చేయవచ్చా?

అవును. కొంతమంది తాము మొదట తీసుకున్న వ్యాక్సిన్ రకాన్నే తీసుకోవాలని అనుకోవచ్చు మరియు మరికొందరు వేరే బూస్టర్ తీసుకోవాలని అనుకోవచ్చు.బూస్టర్ మోతాదు కోసం ఈ విధమైన మిక్స్ & మ్యాచ్ మోతాదును ఇప్పుడు CDC సిఫారసులు అనుమతిస్తున్నాయి.

## నేను కోవిడ్-19 బూస్టర్ మోతాదును మరియు ఫ్లూ మోతాదును ఒకే సమయంలో తీసుకోవచ్చా?

అవును, ఫ్లూ మరియు కోవిడ్-19 వ్యాక్సిన్‌లు రెండూ ఒకే సందర్శనలో ఇవ్వవచ్చు.

## బూస్టర్ మోతాదు ఉచితమా? నాకు ఆరోగ్య బీమా అవసరమా?

అవును, కోవిడ్-19 బూస్టర్ మోతాదులు ఉచితం.
లేదు, ఆరోగ్య బీమా అవసరం లేదు.
మీ ప్రవాస స్థితి గురించి మిమ్మల్ని అడగటం జరగదు.